teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 325 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 13 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య మృతి

### మృతిపై తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ప్రముఖుల దిగ్భ్రాంతి



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణకు చెందిన పద్మశ్రీ గ్రహీత, పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య శనివారం ఉదయం గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే ఆయన మృతిపై తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖుల, రాజకీయ నేతలు ప్రకృతి ప్రేమికులు స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ

మిగతా 2 లో



## రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా

# బిల్లులకు ఆమోదం

### దేశ చరిత్రలోనే తొలిసారి తమిళనాడు వేదికగా ఘటన

- సుప్రీం కోర్టు తీర్పుతో నోటిపై చేసిన ప్రభుత్వం
- ఈ మేరకు విడుదలైన గెజిట్ నోటిఫికేషన్
- రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి
- తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.





## 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకం

- రజతోత్సవ సభకు నేటికీ అనుమతి రాలేదు
- ఈ సభ అనంతరం ఏడాది పాటు రజతోత్సవ సభలు
- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



02

## ఏనుగుల రాకేశ్‌రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం

- గ్రూప్-1 ఫలితాల విషయంలో తప్పుడు ఆరోపణలు చేశారని నోటీసులు
- వారం రోజుల్లో సమాధానం చెప్పాలని డిమాండ్

02





## దేశవ్యాప్తంగా ఉగ్రదాడుల

# హెచ్చరికలు

- రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్ర హోం శాఖ
- సముద్ర తీర ప్రాంత పట్టణాలలో గస్తీ పెంచుకోవాలని సూచనలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా ఉగ్రదాడులు జరగవచ్చునే నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంతో కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. మరీ ముఖ్యంగా సముద్ర తీర ప్రాంత పట్టణాలు అప్రమత్తంగా ఉండాలని, గస్తీ పెంచుకోవాలని సూచించింది. సముద్ర మార్గం గుండా వచ్చిన

మిగతా 2 లో

## అతి త్వరలోనే రిలీజ్ కానున్న

# ఇంటర్ ఫలితాలు

- ఈ మేరకు తేదీ ఖరారు అయినట్లు సమాచారం
- ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అధికారులు కసరత్తులు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు కూడా అతి త్వరలోనే రిలీజ్ కాబోతున్నాయి. ఈ మేరకు ముహూర్తం కూడా

మిగతా 2 లో






## మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

- వాహనాలతో పిల్లలకు ప్రాణాలు మీదకు వచ్చిన ఘటనలు ఎన్నో
- ఓ చిన్న పిల్లవాడు జీప్ నడుపుతున్న వీడియో వైరల్
- ఎక్స్ వేదికగా టీజీఎస్ ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ ట్వీట్

హైదరాబాద్, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): మా పిల్లవాడు పెద్ద పెద్ద వాహనాలు నడుపుతున్నాడని తల్లిదండ్రులు సంతోష పడుతుంటారు. కానీ పిల్లలకు, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. వారు డ్రైవింగ్ బాగా నేర్చుకున్నా కూడా వారి వయసు,

మిగతా 2 లో

## కాంట్రాక్టర్లకు మంత్రి

# సీతక్క వార్నింగ్



- పనులు చేయకుండా జాప్యం చేస్తే ఉపేక్షించేదిలేదు
- భవిష్యత్తులో పనులు ఇవ్వమని హెచ్చరించిన మంత్రి సీతక్క

వరంగల్, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): పనులు చేయకుండా జాప్యం చేసే కాంట్రాక్టర్లను ఉపేక్షించేదిలేదని, వారిని తొలగించి బ్లాక్ లిస్టులో పెడతామని, భవిష్యత్తులో పనులు ఇవ్వమని

మిగతా 2 లో



## సామాన్య ప్రజల జీవనశైలిలో

# స్పష్టమైన మార్పు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్
- అత్యల్ప ద్రవ్యోల్బణ రాష్ట్రంగా మారడమే నిదర్శనం

హైదరాబాద్, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలలలోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో

మిగతా 2 లో

## సమావేశం కానున్న రెండు రాష్ట్రాల సీఎంలు అవకాశం

### విభజన సమస్యల్ని పరిష్కరించుకునేందుకు భేటీ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు త్వరలో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విభజన సమస్యల్ని పరిష్కరించుకునేందుకు తెలంగాణ సీఎం, ఏపీ సీఎం

మిగతా 2 లో



## గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీం కోర్ట్ వ్యాఖ్యలు

- గవర్నర్లకు, రాష్ట్రాలకు ప్రత్యేక అధికారాలేవీ ఉండవని స్పష్టం
- జాప్యం జరిగితే సరైన కారణాలను వివరించాలి

.. వివరాలు 2లో



## చాలెంజ్ గా మారిన గుజరాత్ రాష్ట్రంపై

# కాంగ్రెస్ పార్టీ దృష్టి

- మిషన్ గుజరాత్ కింద ఏఐసీసీ పరిశీలకులను అధిష్టానం నియామకం
- ఈ మేరకు ఐఏసీసీ జనరల్ సెక్రటర్ తాజాగా ప్రకటన



.. వివరాలు 2లో

# రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా బిల్లులకు ఆమోదం

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి.

అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. ఈ బిల్లులు ఆమోదం పొందినట్లేనని తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఈ 10 బిల్లులను స్టాలిన్ ప్రభుత్వం నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేసింది.



## దేశవ్యాప్తంగా ఉగ్రదాడులు జరగవచ్చనే హెచ్చరికలు



మొదటి పేజీ తరువాయి

ఉగ్రవాదులు 2008 ముంబై 26/11 మారహోమానికి పాల్పడ్డ సంగతి తెలిసిందే. ఈ కేసులో కీలక సూత్రధారి, లష్కరే ఉగ్రవాది తహవూర్ రాణా విచారణ ప్రస్తుతం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులకు దిగవచ్చని నిఘా సంస్థలు కేంద్ర హోం శాఖకు నివేదిక సమర్పించాయి. దీంతో హోం శాఖ అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు పంపింది. ఉగ్రవాదులు డ్రోన్లు, ఐఈడీలతో దాడులు చేసే అవకాశం ఉందని, ప్రత్యేకించి సముద్ర తీర ప్రాంతాలపై ఎక్కువ నిఘా ఉంచాలని సూచించింది. మరోవైపు నిఘా సంస్థలు రైల్వే శాఖను ప్రత్యేకంగా అప్రమత్తం చేయడం గమనార్హం.

## కాంట్రాక్టర్లకు మంత్రి సీతక్క వార్నింగ్

మొదటి పేజీ తరువాయి


మంత్రి సీతక్క హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మిషన్ భగీరథ, రూరల్ రోడ్ల పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులపై ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారం చేస్తే అధికారులు స్పందించి వివరణ ఇవ్వాలని సూచించారు. త్వరలోనే రోడ్లన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. అంగన్వాడీలలో మెరుగైన సౌకర్యాలు, బలోపేతం చేయడంపై చర్చించినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అంగన్వాడీలలో యూనిఫాం ఇస్తున్నామని అన్నారు. పిల్లలకు ఇచ్చే బాలామృతంలో మార్పులు తీసుకువస్తామని చెప్పారు. వివిద రకాల ఐటమ్స్ తో పౌష్టికాహారం అందేలాగా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

మొదటి పేజీ తరువాయి

పరిణితి వాహనాలు నడపడానికి సరిపోవని మోటార్ వెహికల్ యాక్ట్ చెబుతోంది. తెలిసి కూడా మోటార్ వెహికిల్ యాక్టను గాలికి వదిలేసి కొంత మంది తల్లిదండ్రులు మైనర్ల చేతికి వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలు లేదా ఇతరుల ప్రాణాల మీదకు తెచ్చిన ఘటనలు ఎన్నో చూసుంటారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ చిన్న పిల్లవాడు జీప్ నడుపుతున్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. వీడియోను శనివారం ఎక్స్ వేదికగా టీజీఎస్ ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు. పిల్లల విషయంలో తల్లి దండ్రుల అతి గారాబం పనికి రాదు. చిన్నతనం నుంచే వారితో ఇలాంటి ప్రమాదకర పనులు చేయిస్తూ ఏం నేర్పిస్తున్నారు. జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని సజ్జనార్ రాసుకొచ్చారు.

## సమావేశం కానున్న రెండు రాష్ట్రాల సీఎంలు అవకాశం




మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి, చంద్రబాబు త్వరలో భేటీ కానున్నట్లు సమాచారం. ఏపీ సీఎం చంద్రబాబు దీనికి సంబంధించి మొదటి అడుగు వేసే ఆలోచనలో ఉన్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి గత ఏడాది జులైలో ప్రజాభవన్‌లో తొలిసారి సమావేశమైన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లైనా విభజన చట్టం ప్రకారం జరగాల్సిన పంపకాలు మాత్రం పూర్తి కాలేదు అనే అంశంపై ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. కానీ చాలా సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. దీంతో వాటన్నిటిపై ఇప్పుడు సమావేశం అయితే చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి సీఎం రేవంత్ రెడ్డి, సీఎం చంద్రబాబు సమావేశం అవుతున్నారనే వార్త రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ అంశం పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అతి త్వరలోనే రిలీజ్ కానున్న ఇంటర్ ఫలితాలు

మొదటి పేజీ తరువాయి




ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇవాళ ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ఏపీలో ఇంటర్ ఫలితాలు రావడంతో తెలంగాణ రాష్ట్ర అధికారులు కూడా కసరత్తులు మొదలుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్ ఫలితాలను కూడా విడుదల చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల అంటే ఏప్రిల్ 25వ తేదీ లేదా 27వ తేదీలలో ఇంటర్ ఫలితాలను రిలీజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన కూడా రాబోతున్నట్లు సమాచారం అందుతోంది. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగిన పరీక్షలకు 9.96 లక్షల మంది హాజరయ్యారు. ఇప్పటికే మూల్యాంకనం పూర్తి చేసి ఆన్లైన్ లో మార్కులు ఫీడ్ కూడా చేశారు అధికారులు. ఇక ఏప్రిల్ 20వ తేదీ నాటికి రీ -వెరిఫికేషన్ కూడా పూర్తి అవుతుందని చెబుతున్నారు అధికారులు. అంటే ఏప్రిల్ 25 తర్వాత ఏ క్షణమైనా ఫలితాలు విడుదలయ్యే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు

మొదటి పేజీ తరువాయి



అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. అవేంటంటే

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది.

కేవలం ₹500కి LPG సిలిండర్ : గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది.

200 యూనిట్లు ఉచిత విద్యుత్ : ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది.

రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ కవరేజ్ : ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం.

రేషన్ కార్డు దారులకు చక్కటి బియ్యం పంపిణీ : ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ ట్వీట్ చివర్లో, ఇది మార్పు! ఇది ప్రజల ప్రభుత్వం! అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

## గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీం కోర్ట్ వ్యాఖ్యలు



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి దేశసర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రాలు రూపొందించే బిల్లుల నిలుపుదల విషయంలో గవర్నర్లకు, రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధమైన ప్రత్యేక అధికారాలేవీ ఉండబోవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. ఇంతకు ముందు గవర్నర్ల విషయంలోనూ ఇలాంటి గడువును నిర్దేశించిన సుప్రీం కోర్టు. ఇప్పుడు రాష్ట్రపతి విషయంలోనూ ఈ తరహా సూచన చేయడం తెలిసిందే. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవికుమార్ తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఇటీవల సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను మూడు నెలలకు మించి ఉంచకూడదని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మహదేవన్ నేతృత్వంలోని తాజాగా బెంచ్ స్పష్టం చేసింది. ఒకవేళ జాప్యం జరిగితే గనుక సరైన రాష్ట్రపతి భవన్ ఆ కారణాలను రాష్ట్రాలకు వివరించాల్సి ఉంటుందని తెలిపింది. ఒకవేళ నిర్ణీత సమయంలోపు రాష్ట్రపతి నుంచి సరైన స్పందన లేకుంటే మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయొచ్చని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు సూచించింది. అంతకు ముందు గవర్నర్ విషయంలోనూ కాల నిర్దేశాన్ని పాటించని పక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రి మండలి సలహా సూచనల మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేస్తోందని తెలిపింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది. ఇక తాజాగా ఆర్టికల్ 201 రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఒకవేళ బిల్లు గనుక రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే రాష్ట్రపతి ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీం కోర్టును సంప్రదించడానికి అవకాశం ఉందని స్పష్టం చేసింది.

## వనజీవి రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటు

### మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు



హైదరాబాద్, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): వనజీవి రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటని, తెలంగాణ ఒక ప్రపంచ పర్యావం-ణవేత్తను కోల్పోయిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఒక ప్రపంచ పర్యావరణవేత్తను తెలంగాణ కోల్పోయిందని చెప్పారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటు అని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా రామయ్య బతికారని తెలిపారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదని చెప్పారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమన్నారు. ప్రపంచ పర్యావరణ కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా వారు చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ కొనియాడారు. తెలంగాణకు హరితహారం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని చెప్పారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని కేసీఆర్ పేర్కొన్నారు.

## 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకం

హైదరాబాద్, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి అప్లై చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమే, అని స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల కోసం ఇప్పటికే ₹10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్ గా అభివర్ణించిన కేటీఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపి, బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యల ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి, అంటూ సవాల్ విసిరారు.

## ఏనుగుల రాకేశ్‌రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం

హైదరాబాద్, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరువు నష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్-1 ఫలితాల విషయంలో తప్పుడు ఆరోపణలు చేశారని నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీజీపీఎస్సీ డిమాండ్ చేసింది. లేదంటే పరువునష్టం, క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఎటువంటి ఆరోపణలు చేయొద్దని రాకేశ్‌రెడ్డికి టీజీపీఎస్సీ హెచ్చరించింది.

## చాలెంజ్ గా మారిన గుజరాత్ రాష్ట్రంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): తమకు చాలెంజ్ గా మారిన గుజరాత్ రాష్ట్రంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. తాజాగా మిషన్ గుజరాత్ కింద ఏఐసీసీ పరిశీలకులను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. 43 మంది అబ్జర్వర్లను, ఏడుగురు సపోర్టింగ్ అబ్జర్వర్లను నియమించిది. వీరికి జిల్లా అధ్యక్షులను నియమించే బాధ్యతలను అప్పగించింది. ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఒక ఏఐసీసీ పరిశీలకుడితో పాటు నలుగురు పీసీసీ పరిశీలకుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఐఐసీసీ జనరల్ సెక్రటరీ కే.సీ వేణుగోపాల్ తాజాగా ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ ప్రకటించిన అబ్జర్వర్లలో తెలంగాణ ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డి, ఏపీ మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, తెలంగాణ ఏఐసీసీ మాజీ వ్యవహారాల ఇన్ చార్జి మాణిక్కం ఠాగూర్ కు చోటు దక్కింది

## పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య మృతి

మొదటి పేజీ తరువాయి

తన ట్విట్టర్ ఖాతాల్లో రామయ్య మృతిపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపం తెలిపిన ప్రధాని మోడీ తన ట్వీట్ లో ఇలా రాసుకొచ్చారు. దరిపల్లి రామయ్య సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా గుర్తుండిపోతారు. లక్షలాది చెట్లను నాటడానికి, వాటిని రక్షించడానికి ఆయన తన జీవితాన్ని అంకితమిచ్చారు.

ఆయన అవిశ్రాంత కృషి ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి మన యువతలో, మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు,అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి. అని రాసుకొచ్చారు. ఇదిలా ఉంటే ప్రకృతి కోసం వనజీవి రామయ్య చేస్తున్న సేవలను గుర్తించి బీజేపీ ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. అనంతరం ఆయన జీవన విధానంపై తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో పాఠాలను పెట్టారు.



## ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ చింతలమ్మ రంగస్వామి జాతర మహెూత్సవాలు

**అంగరంగ వైభవంగా స్వామి వారి ఆభరణాల ఊరేగింపు**



ఆత్మకూర్ ఏప్రిల్ 12 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ చింతల మురంగ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ నుంచి చింతల మునిరంగ స్వామి ఆభరణాలను భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలతో ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఊరేగింపు చేస్తూ స్వామివారి దేవస్థానానికి పోలీస్ బందోబస్తుల మధ్య ఊరేగింపు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత కార్మిక విభాగ అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్ ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ నాయకులు కార్యకర్తలు చింతల మునిరంగ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవ వేడుకలు

**వృషభ రాజులబండలాగు పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



ఆత్మకూర్ ఏప్రిల్ 12 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి తొమ్మిదవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన వృషభ రాజుల బండలాగు పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ మండల మరియు మున్సిపల్ బారాస నాయకులు ఆరెపల్లి గ్రామ బారాస నాయకులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ సమయాన్ని 20 వరకు పెంచాలి




ములుగు, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు పేద ప్రజలకు ఉపాధి కల్పించడం కోసం ఏర్పాటుచేసిన బృహత్తర పథకం రాజీవ్ యువ వికాసం ఈ పథకం గ్రామీణ ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మరియు ఈ బీసీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేయడమైనది ఇట్టి పథకం అప్లై చేసుకోవడానికి కులము ఆదాయము నివాసము సర్టిఫికెట్లతోపాటు బ్యాంక్ అకౌంటు పాన్ కార్డు ఇతరత్రా సర్టిఫికెట్ల తో అప్లై చేయవలసిందిగా అధికారులు నిర్ణయించినారు. కానీ గ్రామీణ ప్రజలకు ఈ విషయం సమాచారం తెలవడానికి ఆలస్యమైంది. దానితోపాటు అప్లై చేసుకోవడానికి సమయం తక్కువ ఉన్నది. కావున ఇప్పటికే సమయం అయిపోతున్నందున ఏప్రిల్ 20 తారీకు వరకు పెంచాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజకుమార్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కనకం దేవదాసు కలెక్టర్ కార్యాలయం వద్ద వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.


## రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి సమీక్షలో పాల్గొన్న ఎంపీ పోరిక బలరాం నాయక్



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలపై హనుమకొండ కలెక్టరేట్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్కతో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మరియు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మరియు ఉమ్మడి జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): జిల్లాలో జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని సంగె%శీ%, పర్వతగిరి, గీసుగొండ, నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆదనవు సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం హెచ్ ఏ ఐ. దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**శ్రీనివాస గౌడ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ వనపర్తి**







పెద్దమందడి ఏప్రిల్ 12 తీన్మార్ న్యూస్ : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాను సారం, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తి స్థాయి లో కొనుగోలు చెయ్యాలని వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పెద్దమందడి మండలం, వెల్టూరు,చిలకటోని పల్లి గ్రామాలలో శనివారం, ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించరు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తేమ రాగానే వడ్లు కాంట(తూకం) వేయాలని, కొనుగోలు చేసిన దాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపి ఎంఎస్ లో నమోదు చెయ్యాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు చేసిన 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని,ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినందువల్ల, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని, వేసవికాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండేలా గ్రీన్ టెంట్ చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. చిన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా 500 రూ, బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు.

ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో, 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాలో డబ్బులు పడతాయని అన్నారు. రైతు ఖాతాల్లో జమ చేయడానికి రైతుల యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఏఈవోలతో ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, అలాగే రైతు యొక్క ఫోన్ నెంబరు, ఇవ్వాలని సూచించారు. మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మాలని పేర్కొన్నారు. డిపిఎం అరుణ మాట్లాడుతూ, రైతుల నుండి సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిల్వ చేసిన ధాన్యం రాశులను, సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కొత్త కాపు రామకృష్ణారెడ్డి, వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్. జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు), గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరి రామచంద్రయ్య, మెరుగు పెద్ద కుర్మన్న, సాకే వెంకటయ్య (మాజీ టిసి), పట్నం సత్తన్న, సుంకరి యాదయ్య, విక్రమ్ రెడ్డి, ఎంపి.రాములు, బొడ్డన్న, జిఎల్.అనంత రెడ్డి, జిఎల్.మహేశ్వర్ రెడ్డి, దిండు వివేక్ సాగర్, కావలి రాజు, వడ్డే శేఖర్, డీలర్ శ్రీనివాస్, దయ్యాల శేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, ఐకెపి సిబ్బంది డీపీఎం అరుణ, ఏపిఎం నాగమణి, సీసీ రాణి, అధ్యక్షురాలు విజయ లక్ష్మి, మార్కెట్ కమిటీ మెంబెర్స్, డి.అనిత (విఓఏ), జి.శాంతమ్మ, టి.రాధా, డి.హేమలత, నరాల లక్ష్మి, ఆవుల శాంత, అనిత, సి.మహేశ్వరి, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి సభ గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు,కమిటి వైస్ చైర్మన్ బండారి సురేందర్ లు మాట్లాడుతూ హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు పూలమాలాంకరణ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 గంటలకు జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు, అంబేద్కర్ వాధులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు,కార్మికులు, కర్షకులు, అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డి డి శ్రీలత,అనిల్ తదితరులు పాల్గోన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

**నాయిని రాజేందర్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి**

**యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో.రాం చంద్రం**



హనుమకొండ, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): బహుజన విద్యార్థి సంఘం(బి.యస్.ఫ్) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిభా పూలే మరియు డా.బి.ఆర్ అంబెద్కర్ జయంతి ఉత్సవాలు జయంతి, మహనీయులు పూలే అంబెద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ లోని ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ సెమినార్ హాల్ లో బహుజన విద్యార్థి సంఘం కె.యూ ఇంచార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అధ్యక్షతన పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక సమస్యలపై ఉద్య మించిన తొలి తరం సామాజిక సంస్కరణ వాది జ్యోతిబా పూలే అని బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు,సతీ సహగ మనం,మద్యపానం వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన ఉద్య మించారు.స్త్రీల హక్కుల కోసం ముఖ్యంగా వితంతువుల రక్షణ,రైతు, కార్మిక సమస్యలపై పూలే అసాధారణ పోరాటాన్ని సాగించారని వాటి నిర్మూలన ద్వారానే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,సమానత్వం సాధ్యమవుతుందని, అసమానతలు లేని ప్రపంచం మొత్తం ఒక కుటుంబంగా మారాలనే ఉద్దేశంతో సార్వ జనిక సత్యధర్మాన్ని ప్రతిపాదించారని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడుగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ సమ సామాజిక సమానత్వం కోసమే మహాత్మా జ్యోతిబా పూలే సావిత్రి బాయి పూలే దంపతులు ఉద్య మించారని స్త్రీలకు హక్కులు కల్పించటం ద్వారా లింగ సమానత్వం అంటరానితనం నిర్మూలనతో సామాజిక సమానత్వం సాధించడానికి వారు కృషి చేసారని సంఘ ఉద్యమాలకు, సంస్కరణలకు విస్తృత ప్రచారం బలం చేకూర్చటానికి 1873లో సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేశారని ఆయన చేసిన గులాంగిరి వంటి రచనలు సామాజికోద్ధరణకు ఎంతగానో తోడ్పడ్డాయని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గా గెలిచి మొదటిసారిగా యూనివర్సిటీ కి వచ్చిన నాయిని రాజేందర్ రెడ్డి ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో.రాం చంద్రం జర్నలిజం విభాగం హెడ్ డా.సంగాని మల్లేశ్వర్ విద్యార్థి సంఘ నాయకులు అలువాల కార్తిక్ కుమ్మరి శ్రీనాథ్ ఎల్తురి సాయి కుమార్ బాశిపాక ఉమేష్ ఇప్ప మల్లేష్ జంగంపెల్లి పవన్ కామగోని శ్రవణ్ మర్రి మహేష్ బోస్క నాగరాజు విద్యార్థులు గీత శ్రావణి దీప్తి సంగీత భావన వందలాది విద్యార్థులు పాల్గొన్నారు

## పంట నష్టపరిహారం చెల్లిస్తాం

**ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం : రాష్ట్ర మంత్రి సీతక్క**



ములుగు జిల్లా, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): వడగల్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వివాహ మహెూత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి.భగవాన్ రెడ్డి**



వెంకటాపూర్, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు,సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ సూచనలమేరకు ఈరోజు ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ (రామప్ప)మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ -క్రీ,,శే, కూన.రాజయ్య కుమారుడు వివాహమహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి.భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్ లు ఈ కార్యక్రమంలో భాగంగా వారితోపాటు గ్రామకమిటి అధ్యక్షులు బొచ్చు అశోక్,జిల్లా కార్యదర్శి చక్రపు.రాజు, సీనియర్ నాయకులు పటేటి.రమణారెడ్డి, బొచ్చు.శంకర్, పీ ఏ సీ ఎస్ చైర్మన్-మాడుగుల.రమేష్, మాజీ ఎంపీటీసీ గోపు.స్వప్న వాసుదేవరెడ్డి, కుమారస్వామి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తనిఖీ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 12 (తీన్మార్ న్యూస్): ఆకస్మికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను తనిఖీ చేసిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ జయశంకర్ భూపాల్ పల్లి నందు డైరెక్టర్ పబ్లిక్ వెల్తే డాక్టర్ రవీంద్ర నాయక్ గారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఇందులో భాగంగా రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజిట్ చేశారు హాస్పిటల్ మెయింటెనెన్స్,పరిశుభ్రతను చూసి హర్షం వ్యక్తం చేశారు తగనంతరం భూపాల్ పల్లి డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు సమీక్ష సమావేశం నిర్వహించినారు. జిల్లా నందు గల అందరూ పిఓలు ఈ సమావేశం నందు పాల్గొన్నారు మాతా శిశు సంరక్షణ సేవలు, వ్యాధినిరోధక టీకాలు, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, లెప్రసీ, టీ బి మొదలగు ప్రోగ్రాంలో గురించి రివ్యూ నిర్వహించారు, గోదావరి పుష్కరాల యొక్క యాక్షన్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు %ణవీూ% డాక్టర్ మధుసూదన్ సరస్వతి పుష్కరాల యొక్క యాక్షన్ ప్లాన్ వివరించడం జరిగినది ఈ సమావేశంలో వరంగల్ %ంఎష్త్రశీ% డాక్టర్ సాంబశివరావు, %ంఎ ంఎష్త్రశీ% డాక్టర్ కొమురయ్య, %జూశీ% లు డాక్టర్ శ్రీదేవి, ప్రమోద్ కుమార్,సందీప్, %ఎ శీ% లు సపోర్టింగ్ స్టాఫ్, మల్లయ్య, డెమో శ్రీదేవి, ఇన్చార్జి డిపిహెచ్ఎంఓ శౌరిల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యం చాటారు

- వృక్షోరక్షతి రక్షితః నినాదంతో జీవించారు
- వనజీవి రామయ్య మృతికి కెసిఆర్, భట్టి, పొంగులేటి సంతాపం



**హైదరాబాద్, ఏప్రిల్ 12:** ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మృతిపట్ల సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.

# రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

**పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది**

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్**



**హైదరాబాద్,ఏప్రిల్12 :** 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉ ందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్మబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

# 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

**ఎమ్మెల్యే హరీష్ రావు అనుమానం**



**హైదరాబాద్,ఏప్రిల్12:** కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు-? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చు కున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

# నల్లగొండలో వ్యక్తి దారుణ హత్య



**నల్లగొండ, ఏప్రిల్ 12:** నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తుతెలియని దుండగులు వేటకొడవళ్లతో ఓ వ్యక్తిని నరికి చంపేశారు. రామగిరి ప్రాంతంలోని గీతాంజలి కాంప్లెక్స్‌లో సురేశ్ (37) మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సురేష్ ల్యాబ్‌లో ఉండగా, గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో ఒక్కసారిగా దాడిచేశారు. గుండెలో, మెడపై దారుణంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా దుండగులు వదిలిపెట్టలేదు. దీంతో ఘటనా స్థలంలోని ఆయన మృతిచెందారు. కుటుంబ కలహాలా, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.



# బెంగాల్లో వక్ఫ్ చట్టంఅమలు కాదు

**నిరసనల నేపథ్యంలో సిఎం మమత వెల్లడి**

**అల్లర్లను అణచడంలో మమత విఫలమయ్యిందన్న బిజెపి**

**కోల్‌కతా, ఏప్రిల్ 12:** వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది; రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు- చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. 'ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరమయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.

# హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

**హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ**

**గౌలిగూడ నుంచి తాడ్బంద్ వరకు యాత్ర**

**ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్**


**తాడ్‌బంద్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా**



**హైదరాబాద్, ఏప్రిల్ 12:** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చైన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

# 'మా అమ్మకు నానమ్మ, తాతయ్య నచ్చరు'

**వార్షిక పరీక్షల్లో ఓ విద్యార్థి సమాధానం**




**సిరిసిల్ల:** జిల్లాలోని చందుర్తి మండలంలోని ఓ పాఠశాలలో ఓ నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని ఆంగ్లంలో అడిగిన ప్రశ్నకు సమాధానం చాలా ఆసక్తిగా రాసింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిన్నటి నుంచి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఇంగ్లిష్ ప్రశ్నపత్రంలో 'మీ అమ్మకు నచ్చినది, నచ్చని వాటి గురించి రాయము' అని అడిగారు. దానికి ఓ విద్యార్థిని సమాధానం రాస్తూ.. 'మా అమ్మకు నానమ్మ మరియు తాతయ్య నచ్చరు' అని రాసింది. ఆ సమాధానం చూసి ఉపాధ్యాయులు ఆశ్చర్య పోయారు. నేటి కాలంలో ఇంట్లో కోడళ్లకు అత్తమామల పట్ల ప్రేమ ఏ విధంగా ఉందో విద్యార్థి సమాధానం ద్వారా అర్థమవుతోంది. నేటి చిన్న కుటుంబాలలో అమ్మ నాన్నలకు నానమ్మ తాతయ్యలు భారంగా మారారని విద్యార్థి సమాధానం సారాంశం. ఇంట్లో కోడళ్లు వృద్ధులతో నిరంతరం గొడవలకు దిగడం, కసురుకోవడం, వృద్ధులు వేరే చోట ఉండడం ద్వారా పి ల్లలు


ఈ సమాధానం రాశారని స్పష్టమవుతుంది. సీసీ ఈ విధానంలో ఈ సమాధానం కూడా సరైనదే అవుతుంది. ఈ క్రమంలో వృద్ధుల ఆదరణ ప్రశ్నార్థకంగా మారింది.

# 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

- మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి
- సుప్రీం తీర్పుతో 10 బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 :** రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెస్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.



# ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం

ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మె-ంత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని÷-ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యయహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. వారే తమ సమస్యలను వివరించగలరు. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

# విజయశాంతి దంపతులకు బెదిరింపులు

## చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు



**హైదరాబాద్, ఏప్రిల్ 12:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటెట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా – రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం


## నోటీసులు ఇచ్చిన ఈడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది. గతంలోనే ఈ కేసులో సోనియా తదితరులను ఇడి విచారించింది. ఇప్పుడు ఆస్తుల జప్తుకు సిద్ధం అయ్యింది. దిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ-షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

# దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

## రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు-గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి.



ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్‌ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ- టెర్రరిజం స్క్వాడ్ (ఏటీ-ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

# తనిఖీల్లో హాష్ ఆయిల్ పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 12:** నగరంలో రాచకొండ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా హాష్ అయిల్‌ను పట్టుకున్నారు. హాష్ అయిల్‌ను తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు-భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు. ఇద్దరి వ్యక్తుల దగ్గరి నుంచి హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు హాష్ అయిల్‌ను వాహనంలో తరలిస్తున్న సమయంలో పట్టుకున్నారు. దీనివిలువ రూ. 80 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.



# మహిళల కోసం కొత్త పథకం




పుణె: ప్రముఖ జీవిత బీమా సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ మహిళలకు ప్రత్యేకంగా రూపొందిన సూపర్‌ఉమన్ టర్మ్ (SWT) పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం సాధారణ బీమా సేవలను అధిగమించి, టర్మ్ ఇన్సూరెన్స్ లాభాలతోపాటు మహిళలకు సంబంధించిన కీలక ఆరోగ్య సమస్యల కవరేజీ, పిల్లల సంరక్షణ ప్రయోజనం, ఆరోగ్య సంరక్షణ సేవలను సమగ్రంగా అందిస్తుంది. ఇది మహిళలతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తుందని సంస్థ తెలిపింది. కుటుంబ శ్రేయస్సులో మహిళలు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తారు. వారి ఆర్థిక భవిష్యత్తును బలోపేతం చేస్తూ, జీవితంలో స్థిరత్వాన్ని అందించడం ద్వారా ఈ పథకం వారి ఆకాంక్షల సాధనలో తోడ్పడుతుంది.

**పథకం గురించి:**

పూర్తి ఆర్థిక రక్షణ: మహిళల ఆర్థిక అవసరాలను గుర్తించి, ఈ పథకం ఆధునిక జీవన విధానానికి అనుగుణంగా రూపొందించారు. పాలసీదారు మరణం సంభవించినప్పుడు, నామినీకి ఒకేసారి మొత్తం క్లెయిమ్ చెల్లిస్తారు.

కీలక ఆరోగ్య సమస్యల కవరేజీ: ఈ పథకం బ్రెస్ట్, సర్వికల్, ఒవేరియన్ క్యాన్సర్‌లతో సహా 60 రకాల క్రిటికల్ ఇల్‌నెస్‌లకు రక్షణ కల్పిస్తుంది. దీనితో మహిళలు ఆర్థిక భారం లేకుండా చికిత్సపై దృష్టి సారించవచ్చు. పిల్లల సంరక్షణ: పిల్లల భవిష్యత్తు భద్రత కోసం ఈ పథకం చైల్డ్ కేర్ బెనిఫిట్‌ను అందిస్తుంది. ఊహించని పరిస్థితుల్లో కూడా, పిల్లల విద్య, ఇతర అవసరాల కోసం నెలవారీ స్థిర ఆదాయం అందుతుంది.

ఆరోగ్య సంరక్షణ సేవలు: ఈ పథకం సమగ్ర ఆరోగ్య తనిఖీలు, ఔట్‌పేషెంట్ కన్సల్టేషన్లు, గర్భధారణ సంబంధిత సహాయం, మానసిక శ్రేయస్సు కార్యక్రమాలు, పోషకాహార నిపుణుల మార్గదర్శనం వంటి సేవలను ఉచితంగా అందిస్తుంది. "ఈ రోజుల్లో మహిళలు తమ ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు, ఆర్థిక స్వావలంబనపై దృష్టి సారిస్తున్నారు. ఈ మూడు అంశాలను ఒకే చోట అందించేలా సూపర్‌ఉమన్ టర్మ్ పథకాన్ని సిద్ధం చేశాం. మహిళలు తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఆర్థిక భరోసాతో సామర్థ్యం పొందేలా, వారి ఆరోగ్య, కుటుంబ అవసరాలకు తగినట్లు ఈ పథకాన్ని వాడుకోవచ్చు" అని బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ & సీఈవో తరుణ్ చుగ్ తెలిపారు.

**ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని రద్దు చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా..**

దేశంలోని ప్రముఖ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా, 400 రోజుల ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పథకం గరిష్టంగా 7.30% వడ్డీని అందించింది. అంతేకాక, షార్ట్-టర్మ్, మీడియం-టర్మ్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై వివిధ మెచ్యూరిటీ వ్యవధులకు వడ్డీ రేట్లను ఏప్రిల్ 15, 2025 నుంచి తగ్గించనున్నట్లు బ్యాంక్ ప్రకటించింది.



# గృహ రుణం తీసుకుంటున్నారా!

## అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

మన దేశంలోనూ ఉమ్మడి గృహ రుణాలు పెరిగిపోతున్నాయి. కొత్త ఇల్లు కొనుక్కునేందుకు లేదా కట్టుకునేందుకు యువ దంపతులు, ముఖ్యంగా వేరు కాపురాలు పెట్టుకునే జంటలు ఈ తరహా గృహ రుణాలకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాదు ఇలాంటి రుణాలతో కుటుంబంపై కొంత భారం తగ్గుతుందని కొందరు.. బాధ్యతాయుతంగా వ్యవహరించ వచ్చని కొందరు భావిస్తుంటారు. అయితే ఈ రుణాల చెల్లింపు బాధ్యత ఒకరికి బదులు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది తీసుకుంటారు. ఈ ఉమ్మడి గృహ రుణాల్లో అనేక సానుకూలతలతో పాటు ప్రతికూలతలూ ఉన్నాయి. అవేమిటంటే..



**అనుకూలతలు**

అధిక రుణ అర్హత: ఇద్దరి ఆదాయాలు కలపడంతో అధిక రుణ అర్హత ఏర్పడుతుంది. దాంతో ఖరీదైన ఇల్లు లేదా ఫ్లాట్ కొనుక్కోవడం తేలిక అవుతుంది.

చెల్లింపు బాధ్యత: ఉమ్మడి గృహ రుణాల చెల్లింపు బాధ్యత ఒకరి కంటే ఎక్కువ మందిపై ఉంటుంది. దీంతో సమయానికి రుణ కిస్తీలు చెల్లించడాన్ని సహ దరఖాస్తుదారులు అందరూ బాధ్యతగా స్వీకరిస్తారు.

అధిక అవకాశాలు: ఇద్దరు ముగ్గురి ఆదాయాలు స్పష్టంగా కనిపించడంతో బ్యాంకులు, గృహ ఫైనాన్స్ కంపెనీలు ఉమ్మడి గృహ రుణాల దరఖాస్తులను ఆమోదించే అవకాశాలు ఎక్కువ.

**పన్ను ప్రయోజనాలు**

ఉమ్మడిగా గృహ రుణం తీసునే అందరికీ సెక్షన్ 80సీ కింద, 24 (బీ) కింద పన్ను పయోజనాలు లభిస్తాయి.

మహిళలకు తక్కువ వడ్డీ రేటు: ఫస్ట్ కో అప్లికెంట్ లేదా ప్రధాన అప్లికెంట్ మహిళలు అయి ఉంటే వడ్డీ రేటు కూడా కొద్దిగా తక్కువగా ఉంటుంది.

**ప్రతికూలతలు**

చెల్లింపు సమస్యలు: ఉమ్మడి గృహ రుణ ఈఎంఐల చెల్లింపు బాధ్యత అందరిపై సమానంగా ఉంటుంది. ఈ విషయంలో ఏ ఒక్కరు విఫలమైనా ఆ భారం మిగతా వారిపై పడుతుంది.

క్రెడిట్ స్కోరుపై ప్రభావం: ఈఎంఐల చెల్లింపులో విఫలమైనా లేదా ఆలస్యమైనా అది ఉమ్మడిగా రుణం తీసుకున్న అందరి పరపతి స్కోరును దెబ్బతీస్తుంది. దాంతో భవిష్యత్‌లో ఏమైనా రుణాలు తీసుకోవాల్సి వస్తే, సమస్యలు వస్తాయి.

రుణ సేకరణ సామర్థ్యం తగ్గిపోవడం: ఉమ్మడి గృహ రుణం చెల్లించడం సహ దరఖాస్తుదారులు అందరి బాధ్యత. ఈ బాధ్యత పూర్తయ్యే వరకు వీరికి ర వ్యక్తిగత రుణాలు పెద్దగా లభించవు.

ఆర్థిక సవాళ్లు: ఇవి దీర్ఘకాలిక రుణాలు. వీటి చెల్లింపులు పూర్తయ్యే సరికి దాదాపు పాతిక, ముప్పై సంవత్సరాల సమయం పడుతుంది. ఈ లోపు ఉద్యోగాలు పోవడం, ఆర్థిక మాంద్యం, ఇతర సమస్యలు ఏర్పడితే చెల్లింపు సమస్యలు ఏర్పడి ఆర్థిక పరిస్థితులు తలకిందులయ్యే ప్రమాదం ఉంది.

వివాదాలు న్యాయ సమస్యలు: ఈ రుణాల చెల్లింపునకు సంబంధించి సహ అప్లికెంట్స్ మధ్య చక్కటి సఖ్యత, సమన్వయం ఉండాలి. లేకపోతే వివాదాలు, కోర్టు కేసులు, అపోహలు తలెత్తి మానవ సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.

# ఆరోగ్య బీమాకు రైడర్ల బూస్ట్

ఈ రోజుల్లో కార్పొరేట్ వైద్యం చాలా ఖరీదుతో కూడిన వ్యవహారం. అందుకే ఆరోగ్య బీమా ఎంతో అవసరం. లేదంటే ఆస్తులు అర్పించుకోవాల్సిందే. ఒక్కోసారి బీమా కవరేజీ ఉన్నప్పటికీ, అదనంగా మన జేబు నుంచి ఖర్చు పెట్టాల్సి రావచ్చు. ఎందుకంటే, ఎంత సమగ్ర పాలసీ అయినా కొన్ని సందర్భాల్లో పాలసీదారు ప్రత్యేక అవసరానికి కవరేజీ కల్పించడంలో విఫలం కావచ్చు. అలాంటప్పుడే బీమా రైడర్లు పనికొస్తాయి. పాలసీ కవరేజీ లేమి లేదా అంతరాన్ని భర్తీ చేయడంతో పాటు పాలసీదారు ప్రత్యేక అవసరాలను తీర్చడం ద్వారా సంపూర్ణ రక్షణ కల్పిస్తాయి. సమగ్ర కవరేజీ ఆవశ్యకత: వైద్య ఖర్చులు వేగంగా పెరుగుతున్న తరుణంలో వ్యక్తులు, కుటుంబాలు తమ ఆరోగ్యంతోపాటు ఆదాయాన్ని రక్షించుకోడం తప్పనిసరి. ఎందుకంటే, జీవనశైలి సమస్యలు పెరుగుతున్నాయి. ఇందుకు తోడు కొత్త వ్యాధులు ప్రబలుతున్నాయి. ఆరోగ్య బీమా కవరేజీ కలిగి ఉండ టం కేవలం భవిష్యత్‌కు భద్రత మాత్రమే కాదు. మన భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలోనూ అత్యవసర భాగం. అయితే, ఒకే ఆరోగ్య బీమా పాలసీ అందరి అవసరాలను తీర్చలేదు. బీమా రైడర్ల ద్వారా సమగ్ర కవరేజీ పొందవచ్చు.




**రైడర్లు అంటే..:**

బీమా పాలసీ కవరేజీ పరిధిని మరింత విస్తరించేందుకు అదనపు ఫీచర్లు లేదా ఆఫర్ల జోడింపే రైడర్. ఇది మీ పాలసీ కవరేజీని మరింత బలోపేతం చేయడంతోపాటు ఊహించని ఆరోగ్య అత్యయిక సందర్భాల్లోనూ మిమ్మల్ని సంసిద్ధులుగా ఉంచుతుంది. మీ ఆర్థిక భవిష్యత్ అనిశ్చితిలోకి జారుకోకుండా కాపాడుతుంది. క్యాన్సర్ వంటి పెద్ద జబ్బులు, తీవ్ర అనారోగ్యాల వైద్యానికి కవరేజీ కల్పించే క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్, యాక్సిడెంటల్ డెత్ రైడర్, ప్రసవ ఖర్చులకూ కవరేజీ కల్పించే రైడర్ ఇందుకు కొన్ని ఉదాహరణలు. వీటి ద్వారా మీ పాలసీ కవరేజీలోని అంతరాలను భర్తీ చేయవచ్చు.

**ప్రయోజనాలు**

అదనపు కవరేజీ: బీమా రైడర్లు మీ పాలసీ కవరేజీ పరిధిని విస్తరిస్తాయి. ఉదాహరణకు, క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్ ఏదైనా పెద్ద జబ్బు చేసినప్పుడు వైద్యానికయ్యే భారీ ఖర్చుకు కవరేజీ కల్పిస్తుంది.

అవసరానికి అనుగుణంగా మార్పులు: ఆరోగ్య అవసరాలు వ్యక్తిని బట్టి మారుతుంటాయి. బీమా రైడర్లు మీ వ్యక్తిగత, ప్రత్యేక అవసరాలను తీరుస్తాయి. అలాగే, మీ కవరేజీ అవసరానికి మాత్రమే ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. వెసులుబాటు: మీ జీవిత దశలు, ఆర్యోగ ప్రాధాన్యాల ఆధారంగా ఆరోగ్య బీమా పాలసీ కవరేజీ కావాల్సినప్పుడు మార్చుకునే వెసులుబాటును రైడర్లు కల్పిస్తాయి.

తక్కువ ఖర్చు: ఒక్కో అవసరం కోసం ప్రత్యేక పాలసీ కొనుగోలు చేయడం కంటే రైడర్ల ఎంపిక ద్వారా అదనపు కవరేజీ పొందడం తక్కువ ఖర్చుతో కూడిన ప్రక్రియ.

ఆర్థిక భద్రత: ఊహించని వైద్య అవసరాలకూ కవరేజీ కల్పించడం ద్వారా రైడర్లు మీ ఆరోగ్యంతో పాటు ఆదాయం, ఆస్తులకూ అదనపు రక్షణ కల్పిస్తాయి.

**పరిమితులు**

వెయిటింగ్ పీరియడ్: చాలా వరకు బీమా రైడర్లు వెయిటింగ్ పీరియడ్‌తో కూడినవే. అంటే, పాలసీదారు రైడర్ కొనుగోలు చేసినప్పటికీ, వెయిటింగ్ పీరియడ్ ముగిసిన తర్వాతే దాని ప్రయోజనాలను పొందడానికి వీలుంటుంది.

పరిమిత పరిధి: రైడర్లు ప్రత్యేక వైద్య అవసరం లేదా సందర్భం నుంచి రక్షిస్తుంది. అంతేతప్ప అన్ని ఆపద సందర్భాల్లోనూ ఒకే రైడర్ కవరేజీ కల్పించదు.

మినహాయింపులు: రైడర్ల ద్వారానూ కొన్ని పరిస్థితులు లేదా సందర్భాల్లో కవరేజీ లభించకపోవచ్చు. అందుకే పాలసీ నియమ నిబంధనలను జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

# ప్రధాన మంత్రి ముద్రా యోజన.. దశాబ్దకాల విజయ యాత్ర

ముంబై: ప్రధాన మంత్రి ముద్రా యోజన పదేళ్ల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి సంస్థల ఆర్థిక రంగాన్ని పరివర్తన చేయడంలో ఈ యోజన కీలకమైన ఊతమిచ్చింది. గత దశాబ్దంలో, సూక్ష్మ సంస్థలకు రుణ సదుపాయాలను సులభతరం చేయడంలో PMMY అసాధారణ పాత్రను నిర్వహించింది. శిశు, కిశోర్, తరుణ్ వంటి మూడు స్థాయిల రుణ విధానం ద్వారా వ్యాపారవేత్తలకు సరసమైన, హామీ లేని రుణాలను అందించడం సాధ్యమైంది. ఈ యోజన బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిని సూక్ష్మ సంస్థల రంగంలో గణనీయంగా విస్తరించింది. మొదటి ఐదేళ్లలో 11,59,636 మంది రుణగ్రహీతలకు రూ. 18,923 కోట్ల రుణాలను అందించగా, పదేళ్లలో 43,65,580 మందికి రూ. 71,364 కోట్ల రుణాలను మంజూరు చేసింది. ఇది రుణగ్రహీతల సంఖ్య, రుణ మొత్తంలో సుమారు 300% వృద్ధిని సూచిస్తుంది. మహిళా వ్యాపారవేత్తలకు ఈ యోజన కింద 25% కంటే ఎక్కువ రుణ సౌకర్యాలు అందాయి. 2024 యూనియన్ బడ్జెట్‌లో తరుణ్ ప్లస్ విభాగంలో రుణ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచడం ద్వారా, వృద్ధి సామర్థ్యం ఉన్న సూక్ష్మ సంస్థలకు మరింత మద్దతు అందించే అవకాశం కల్పించింది. ఈ యోజన దేశ ఆర్థిక వ్యవస్థ, GDP వృద్ధికి దోహదపడడంతో పాటు, వ్యాపార స్ఫూర్తిని ప్రోత్సహించి, కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంలో సహకరించింది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో, PMMY రుణగ్రహీతలకు ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ ద్వారా అదనపు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ సహాయం ద్వారా రుణగ్రహీతలు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించి, జీవనోపాధిని కొనసాగించగలిగారు. ఫలితంగా, 60% కంటే ఎక్కువ PMMY ఖాతాలు NPAగా మారకుండా నిలిచాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రా రుణ దరఖాస్తు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసింది. దరఖాస్తు నుండి రుణ మంజూరు, చెల్లింపు వరకు అన్నీ ఆన్‌లైన్‌లో సాగుతాయి. రుణగ్రహీతలకు ముద్రా కార్డు కూడా అందజేస్తోంది. PMMY పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక మాధ్యమాలు, బ్యానర్లు, స్టాండీలు, బ్రాంచ్‌లలో డిజిటల్ ప్రదర్శనల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విజయగాథలు, రీల్స్‌ను సామాజిక మాధ్యమ వేదికలలో ప్రచురిస్తూ, ఈ యోజన గురించి అవగాహనను పెంచుతోంది.

PMKVY
प्रधानमंत्री कौशल विकास योजना




## కోహ్లీకి షాక్ ఇచ్చిన పూమా

అంతర్జాతీయ క్రికెట్‌లో దూకుడు స్వభావం అంతకు మించిన ఆట తీరుతో కోట్ల మంది అభిమానులు సంపాదించుకున్నాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025లో చాలా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇలాంటి టైంలో ఆయన ఆదాయానికి సంబంధించిన ఓ వార్త సంచలనంగా మారుతోంది. ఇప్పటికే ఆయన టీ 20 ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. వన్డేలు, టెస్టులు ఎన్ని సంవత్సరాలు ఆడతాడో తెలియదు. అందుకే కొన్ని కీలక కంపెనీలు తమ ఒప్పందాలను పునరుద్ధరించడానికి ఆలోచిస్తున్నారు. పుమా కంపెనీ ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఇప్పుడు ఎంఆర్‌ఎఫ్‌తో ఒప్పందం కూడా ఈఏడాదితో ముగియనుంది. భారతీయ క్రికెటర్ విరాట్ కోహ్లీ స్పోర్ట్స్ కంపెనీ 'పుమా' మధ్య ఒప్పందం క్లోజ్ అయింది. 8 సంవత్సరాల తర్వాత వారి ఒప్పందం ముగిసింది. దీన్ని పునరుద్ధరించేందుకు ఆ సంస్థ అంగీకరించడం లేదు. ఇలాంటి పెద్ద సంస్థలు ఒప్పందాలు కొన్ని సంవత్సరాలకు చేసుకుంటారు. కానీ కోహ్లీ ఎన్నేళ్లు ఆడతాడో తెలియకపోవడంతో పుమా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు ఆ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ పుమాతో ఒప్పందం కారణంగా కోహ్లీ రూ. 110 కోట్లు సంపాదించాడు. విరాట్‌తో ఒప్పందం పూర్తి అవ్వడం రెన్యూవల్ చేసుకోకపోవడంపై ఆ సంస్థ ప్రతినిధులు కీలక వ్యాఖ్యలు చేశారు. లాంగ్ రన్‌లో ఆడే కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు వాళ్లు చెబుతున్నారు. పుమాతో ఒప్పందం పూర్తి కావడంతో ఇప్పుడు కోహ్లీ ప్రత్యమ్నాయ మార్గాలపై దృష్టి పెట్టారు. అందుకే ఇండియన్ బ్రాండ్‌లు చూస్తున్నాడు. అందుకే అతను 'అగిలిటాస్' తో కలిసి నడవబోతున్నారు.

## సీఎస్‌కేలో సరైన ప్లేయర్లే ఉన్నారు

ఐపీఎల్ చరిత్రలో రెండే జట్లు ఐదేసి టైటిళ్లు గెలిచాయి. అందులో చెన్నై సూపర్? కింగ్స్ ఒకటి. అయితే ప్రస్తుత ఐపీఎల్? సీజన్?లో సీఎస్?కే ప్రదర్శన అంత బాగోలేదు. మొదటి మ్యాచ్ మినహా ఆ తర్వాత ఒక్కదాంట్లోను గెలుపొందలేదు. సీఎస్?కే వరుసగా ఐదోసారి ఓడిపోయినప్పటికీ, బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ జట్టుకు మద్దతుగా నిలిచాడు. ఛాంపియన్లుగా నిలిచిన జట్టులో 'సరైన ఆటగాళ్లు' ఉన్నారన్నాడు. ఇప్పటికీ వాళ్లు ఓటమిని ఒప్పుకోలేదని చెప్పాడు."మన దగ్గర సరైన ఆటగాళ్లు ఉన్నారని నేను ఇప్పటికీ అనుకుంటున్నాను. కొంత ఆత్మవిశ్వాసం, స్థిరత్వం కనుగొనడంలో ప్లేయర్లకు మేము సహాయం చేయాలి. అలా బ్యాటింగ్?, బౌలింగ్? విభాగాల్లో మేము ఎదగగలమని ఆశిస్తున్నాను. ఆటతీరు గురించి చాలా చర్చ జరుగుతోంది. ప్లేయర్లు సహజమైన ఆట ఆడుతున్నారు. వారిని పూర్తిగా భిన్నమైన రీతిలో ఆడమని మేము ఆడగాలనుకోవడం లేదు. ప్లేయర్లు తమదైన రీతిలో బాగా ఆడటం వల్లే ఐపీఎల్?లోకి వచ్చారు. నేను కచ్చితంగా వారు వేరే విధంగా ఆడేలా ప్రయత్నించే వ్యక్తిని కాదు. వారు ఆడే విధానం అలాగే ఉంది కాబట్టి, వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నారు" అని హస్సీ మ్యాచ్ తర్వాత మీడియాతో అన్నారు. సీఎస్?కే యువ ఆటగాళ్లను ప్రోత్సహించడం లేదని, ఫామ్? కోల్పోయిన ఆటగాళ్లను కలిగిఉందనే మాటలను హస్సీ తోసిపుచ్చారు. అయితే సీఎస్?కే మిడిల్? ఆర్డర్?లో ప్లేయర్లు రాహుల్ త్రిపాఠి, శివం దుబే, విజయ్ శంకర్, దీపక్ హుడా ఈ సీజన్‌లో సమష్టిగా విఫలమయ్యారు. అయితే జట్టులోని కొంతమంది ప్లేయర్లు వారి ప్రైమ్? టైమ్? కంటే బాగా ఉన్నారని హస్సీ వాదించారు. "కెరీర్? ముగింపు సమయంలో ఉన్నప్పుడు వాట్సన్, అజింక్య రహానె వంటి ప్లేయర్లు ఉన్నారు.

## గాయంతో ఐపీఎల్ నుండి వైదొలిగిన గ్లెన్ ఫిలిప్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా వ్యక్తిగత కారణాల వల్ల జట్టును విడిచి స్వదేశానికి వెళ్లగా, తాజాగా న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ గాయంతో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. గుజరాత్ టైటాన్స్ ఫ్రాంఛైజీ శనివారం ఈ విషయాన్ని అధి కారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫిలిప్స్ గజ్జ గాయంతో బాధపడటాన్ని గుర్తు చేస్తూ, అతను స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు తెలిపింది. ఈ సీజన్‌లో గ్లెన్ ఫిలిప్స్ గుజరాత్ టైటాన్స్ తరఫున ప్లేయింగ్ లో భాగంగా లేను అయినప్పటికీ, తో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యామ్నాయ ఫీల్డర్‌గా మైదానంలో ఉన్నాడు. పవర్‌ప్లే చివరి ఓవర్‌లో, పాయింట్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్, ఇషాన్ కిషన్ బలంగా కొట్టిన బంతిని ఛేజ్ చేసి తిరిగి విసిరే ప్రయత్నంలో గాయ పడ్డాడు. ఈ క్రమంలో అతను భయంకర నొప్పితో నేలపై కుప్ప కూలిపోయాడు. వెంటనే టీమ్ మెడికల్ సిబ్బంది ఫిలిప్స్‌ను మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు. దీంతో గుజరాత్ టైటాన్స్ శిబిరం నుండి ఇంటికి వెళ్లిన రెండవ విదేశీ ఆటగాడిగా గ్లెన్ ఫిలిప్స్ నిలిచాడు. అంతకుముందు కగిసో రబాడా వ్యక్తిగత కారణాలతో జట్టును వీడి స్వదేశానికి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. వరుసగా విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

# అభిషేక్..పంజాబ్‌కు షాక్

### 40 బంతుల్లోనే శతకం
### 246 పరుగులను ఛేదించిన సన్‌రైజర్స్




హైదరాబాద్: ఇదీ సన్‌రైజర్స్ సత్తా.. అంటూ ఓపెనర్ అభిషేక్ శర్మ (55 బంతుల్లో 14 ఫోర్లు, 10 సిక్సర్లతో 141) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. రికార్డులను తిరగరాస్తూ సాగిన అతడి విధ్వంసానికి ఉప్పల్ స్టేడియం ఊగిపోయింది. కొడితే సిక్సర్ లేదంటే ఫోర్ అనే మాదిరిగా సాగిన బాదుడుకు, పంజాబ్ కింగ్స్ సాధించిన భారీ స్కోరు కూడా చిన్నబోయింది. దీంతో వరుసగా నాలుగు ఓటములకు చెక్ పెడుతూ రైజర్స్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం అందుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 245 పరుగులు చేసింది. శ్రేయాస్ (82), ప్రభ్‌సిమ్రన్ (42), ప్రియాన్ష్ (34), స్టొయినిస్ (34 నాటౌట్) వేగం కనబర్చారు. హర్షల్‌కు నాలుగు, ఎషాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 18.3 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగులు చేసి గెలిచింది. హెడ్ (66), క్లాసెన్ (21 నాటౌట్) రాణించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా అభిషేక్ నిలిచాడు.

**ఏమా బాదుడు..?:**

246 పరుగుల ఛేదనలో సన్‌రైజర్స్ ఏ దశలోనూ వెనక్కితగ్గలేదు. ఓపెనర్ అభిషేక్ శర్మ వాయువేగంతో పరుగులు రాబట్టగా.. అటు మరో ఓపెనర్ హెడ్ చక్కగా సహకరించాడు. పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఈ ఇద్దరూ వీరంగమే ఆడారు. అయితే 29 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అభిషేక్ క్యాచ్ అవుటైనా అది నోబ్‌గా తేలడంతో బతికిపోయాడు. ఇక పవర్‌ప్లేలో 83 రన్స్‌తో జట్టు ఛేదన వైపు వేగంగా సాగింది. ఎట్టకేలకు 13వ ఓవర్‌లో హెడ్‌ను చాహల్ అవుట్ చేయగా తొలి వికెట్‌కు 171 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ అదే ఓవర్‌లో సింగిల్‌తో అభిషేక్ 40 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి 'ఇది ఆరెంజ్ ఆర్మీ కోసం' అంటూ ఓ పేపర్‌ను చూపాడు. వన్‌డౌన్‌లో క్లాసెన్ క్రీజులోకి వచ్చినా అభిషేక్‌దే హవా సాగింది. బౌండరీలతో హోరెత్తిస్తూ లక్ష్యాన్ని వేగంగా కరిగించాడు. చివరకు 23 బంతుల్లో 24 రన్స్ కావాల్సిన వేళ అర్ష్‌దీపకు చిక్కాడు. ఆ తర్వాత క్లాసెన్ బౌండరీల హోరుతో మరో 9 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

**పంజాబ్ దూకుడు:**

టాస్ గెలవగానే పంజాబ్ బ్యాటింగ్‌కు దిగగా.. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ శివాలెత్తారు. మధ్య ఓవర్లలో శ్రేయాస్, ఆఖర్లో స్టొయినిస్ ఫినిషింగ్‌కు పంజాబ్ అవలీలగా 220 స్కోరు దాటేసింది. అలాగే రైజర్స్ పేలవ ఫీల్డింగ్ కూడా భారీ స్కోరుకు దోహదపడింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ ప్రభ్ హ్యాట్రిక్ ఫోర్లతో ఆరంభమైంది. ఇక రెండో ఓవర్‌లో ప్రియాన్ష్ 6,4తో పాటు.. తర్వాతి ఓవర్‌లోనే అతడి 6,6,4తో జట్టు 18 బంతులకే 53 పరుగులతో వావ్ అనిపించింది. అయితే హర్షల్ ఓవర్‌లో సిక్సర్ బాదిన వెంటనే ఆర్య మిడ్ వికెట్‌లో నితీశ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో తొలి వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆరో ఓవర్‌లో కెప్టెన్ శ్రేయాస్





సిక్సర్‌తో జట్టు పవర్‌ప్లేలో 89/1 స్కోరుతో నిలిచింది. కానీ తర్వాతి ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్‌ను కొత్త పేసర్ ఎషాన్ మలింగ అవుట్ చేశాడు. ఈ స్థితిలో శ్రేయాస్ బాధ్యత తీసుకుని రన్‌రేట్ తగ్గకుండా చూశాడు. నేహాల్ (27)తో కలిసి మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించాడు. 12వ ఓవర్‌లో శ్రేయాస్ 6,4,6తో 20 రన్స్ సమకూరాయి. ఈ జోరుతో అతడు 21 బంతుల్లోనే తన ఫాస్టెస్ట్ ఫిఫ్టీని కూడా పూర్తి చేశాడు. వరుస ఓవర్లలో నేహాల్ (27), శశాంక్ (2)ల వికెట్లను కోల్పోయినా శ్రేయాస్ దూకుడు తగ్గించలేదు. 17వ ఓవర్‌లో అతడి నాలుగు ఫోర్లతో జట్టు 200 దాటింది. అయితే తర్వాతి ఓవర్‌లో 5 పరుగులే ఇచ్చిన హర్షల్.. మ్యాక్స్‌వెల్ (3), శ్రేయాస్ వికెట్లతో ఝలక్ ఇచ్చాడు. కానీ ఆఖరి ఓవర్‌లో స్టొయినిస్ నాలుగు సిక్సర్లతో షమి ఏకంగా 27 రన్స్ సమర్పించుకున్నాడు.

**స్కోరుబోర్డు**

పంజాబ్: ప్రియాన్ష్ (సి) నితీశ్ (బి) హర్షల్ 36, ప్రభ్‌సిమ్రన్ (సి) కమిన్స్ (బి) మలింగ 42, శ్రేయాస్ (సి) హెడ్ (బి) హర్షల్ 82, నేహాల్ వధేరా (ఎల్బీ) మలింగ 27, శశాంక్ (ఎల్బీ) హర్షల్ 2, మ్యాక్స్‌వెల్ (బి) హర్షల్ 3, స్టొయినిస్ (నాటౌట్) 34, జాన్సెన్ (నాటౌట్) 5, ఎక్స్‌ట్రాలు: 14బీ మొత్తం: 20 ఓవర్లలో 245/6బీ వికెట్ల పతనం: 1-66, 2-91, 3-164, 4-168, 5-205, 6-206బీ బౌలింగ్: షమి 4-0-75-0, కమిన్స్ 4-0-40-0, హర్షల్ 4-0-42-4, ఇషాన్ మలింగ 4-0-45-2, జీషన్ 4-0-41-0.

సన్‌రైజర్స్: హెడ్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) చాహల్ 66, అభిషేక్ (సి/సబ్) ప్రవీణ్ దూబే (బి) అర్ష్‌దీప్ 141, క్లాసెన్ (నాటౌట్) 21, ఇషాన్ (నాటౌట్) 9, ఎక్స్‌ట్రాలు: 10బీ మొత్తం: 18.3 ఓవర్లలో 247/2బీ వికెట్ల పతనం: 1-171, 2-222బీ బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-37-1, జాన్సెన్ 2-0-39-0, యష్ ఠాకూర్ 2.3-0-40-0, మ్యాక్స్‌వెల్ 3-0-40-0, ఫెర్గూసన్ 0.2-0-1-0, స్టొయినిస్ 0.4-0-6-0, చాహల్ 4-0-56-1, శశాంక్ 2-0-27-0.

# ఐపీఎల్‌లో ధోనీ మరో 2 రికార్డులు




కోల్ కతా నైట్ రైడర్స్ తో శుక్రవారం జరిగిన మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ రెండు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో చెన్నై ఘోర పరాభవం పాలైంది. కొత్త కెప్టెన్ గా ధోనీ వచ్చినప్పటికీ, చెన్నైని గెలుపు బాటలోకి చేర్చలేక పోయాడు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్సీ చేయడం ద్వారా ఈ లీగ్ లో తొలిసారి సారథ్యం వహించిన అన్ క్యాప్డ్ ప్లేయర్ గా ధోనీ రికార్డులకెక్కాడు. నిజానికి ధోనీకి 500కిపైగా అంతర్జాతీయ మ్యాచ్ లు ఆడిన అనుభవం ఉంది. అయితే ఈ సీజన్ నుంచి బీసీసీఐ కొన్ని రూల్స్ మార్చడంతో అన్ క్యాప్డ్ ప్లేయర్ నిర్వచనం మారిపోయింది. ఒక ప్లేయర్ వరుసగా ఐదేళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడకపోతే, అతడిని అన్ క్యాప్డ్ ప్లేయర్ కింద పరిగణించబడతారు. అందుకే ధోనీని అన్ క్యాప్డ్ ప్లేయర్ గా డిక్లేర్ చేసి, చెన్నై కేవలం 4 కోట్ల రూపాయలకే అతడిని కైవసం చేసుకుంది. నిజానికి ఈ మూవ్.. ధోనీ కోసమే సీఎస్కే ఫేవర్ లో తీసుకున్నదిగా కొంతమంది ఆరోపించారు. ఇలా ధోనీ తప్ప మరే ఆటగాడు అన్ క్యాప్డ్ ప్లేయర్ హోదాలో బరిలోకి దిగలేదు. వేలంలో పర్స్ మనీని మిగిల్చుకునేందుకు చెన్నైకి ఈ మూవ్ దోహదపడిందని విశ్లేషకులు పేర్కొన్నారు. ఇక అతిపెద్ద వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ధోనీ మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 43 ఏళ్ల 278 రోజుల వయసులో ధోనీ.. సీఎస్కేకు నాయకత్వం వహించాడు. దీంతో తన పేరిటే ఉన్న అత్యంత ఎక్కువ వయసులో కెప్టెన్సీ రికార్డు (41 ఏళ్లు)ను ధోనీ సవరించాడు. నిజానికి 2008-23 వరకు ధోనీ సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించాడు. ఆ జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఆ తర్వాత 2024 సీజన్ లో రుతురాజ్ గైక్వాడ్ కు సారథ్య బాధ్యతలు అప్పగించాడు. అతనికి మోచేయిలో ఫ్రాక్చర్ రావడంతో ధోనీ తాజాగా పగ్గాలు చేపట్టాడు. సీఎస్కే చెత్త రికార్డును నమోదు చేసింది. ఈ మ్యాచ్ లో 103/9 చేసిన సీఎస్కే.. సొంతగడ్డపై అత్యల్ప స్కోరును నమోదు చేసింది. శుక్రవారం చేపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో సీఎస్కే టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 103 పరుగుల స్వల్ప స్కోరు చేసింది. శివమ్ దూబె (29 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. సునీల్ నరైన్ కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను కేకేఆర్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. 10.1 ఓవర్లలోనే 2 వికెట్లకు 107 పరుగులు చేసి, గెలుపొందింది. సునీల్ నరైన్ (18 బంతుల్లో 44, 2 ఫోర్లు, 5 సిక్సర్లు)తో మెరుపు బ్యాటింగ్ చేయడంతో ఈజీ విక్టరీని సొంతం చేసుకుంది. నూర్ అహ్మద్ ఒక వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ విజయంతో కేకేఆర్ పాయింట్ల పట్టికలో తన మూడో స్థానాన్ని పటిష్టం చేసుకుంది.

**ధోని అవుట్ పై తీవ్ర దుమారం!**

చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్ 2025లో 25వ మ్యాచ్‌లో ఘోర పరాజయం పాలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ చెన్నైని కేవలం 103 పరుగులకే పరిమితం చేసింది. ఈ క్రమంలో మహేంద్ర సింగ్ ధోని 1 పరుగు చేసి అవుట్ అయ్యాడు. ధోని అవుట్ అవ్వడంపై వివాదం చెలరేగింది. ధోని అవుట్‌పై సోషల్ మీడియాలో అనేక పోస్టులు షేర్ పెట్టారు. అనేక మాజీ క్రికెటర్లు కూడా ధోని అవుట్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో ధోని 9వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. అతను కేవలం 1 పరుగు చేసి అవుట్ అయ్యాడు. గ్రౌండ్ అంపైర్ ధోనిని అవుట్‌గా ప్రకటించాడు. కానీ ధోని డీఆర్ఎస్ తీసుకున్నాడు. థర్డ్ అంపైర్ కూడా ధోనిని అవుట్‌గా ప్రకటించాడు. రివ్యూ సమయంలో బంతి బ్యాట్ దగ్గర నుంచి వెళ్ళినట్టు స్క్రీన్‌పై స్పైక్స్ కనిపించాయి. అయినప్పటికీ అంపైర్ అవుట్ ఇచ్చాడు. ధోని అవుట్ గురించి కమెంటేటర్లు చర్చించుకున్నారు. నవజోత్ సింగ్ సిద్ధు కూడా అనుమానం వ్యక్తం చేశాడు. "బంతి బ్యాట్ దగ్గర నుంచి వెళ్ళినప్పుడు స్పైక్స్ కనిపించాయి" అని అన్నారు. దీనికి సమాధానంగా అంబటి రాయుడు మాట్లాడుతూ"అంపైర్ల నిర్ణయం గురించి తర్వాత తెలుసుకుంటారని" అని అన్నారు. కెట్ గ్రౌండ్‌లో అంపైర్ నిర్ణయమే ఫైనల్. నియమాల ప్రకారం అంపైర్ ధోనిని అవుట్‌గా ప్రకటించాడు. కాబట్టి అతను అవుట్ అయ్యాడు. గ్రౌండ్ అంపైర్ అవుట్‌గా ప్రకటించినప్పుడు, రివ్యూ తీసుకోవచ్చు. క్రీడాకారుడు రివ్యూ తీసుకున్నప్పుడు, నిర్ణయం థర్డ్ అంపైర్ దగ్గరకు వెళ్తుంది. థర్డ్ అంపైర్ ఇచ్చే నిర్ణయం ఫైనల్. కాబట్టి ధోని అవుట్ అయినట్లే పరిగణించారు.



## చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్

శుభ్‌మన్ గిల్ శనివారం తన పేరు మీద ఒక ప్రత్యేక రికార్డును నమోదు చేశాడు. గుజరాత్ టైటాన్స్ జట్టు తరఫున ఐపీఎల్‌లో 2000 పరుగులు పూర్తి చేసిన మొద టి ఆటగాడిగా నిలిచాడు. లక్నోలోని ఎకానా స్టేడియం లో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో గిల్ ఈ ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్ కు ముందు ఈ రికార్డును సాధించడానికి శుభ్‌మన్ గిల్‌కు 53 పరు గులు అవసరం. లక్నోలో జరిగిన ఈ మ్యాచ్ లో 11వ ఓవర్ ఐదో బంతికి సింగిల్ తీయడం ద్వారా శుభ్‌మన్ గిల్ 2000 పరుగులు పూర్తి చేశాడు. ఐపీఎల్ 2024కు ముందు శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. జట్టు కెప్టెన్ గా తన మొదటి సీజన్‌లో 12 మ్యాచ్ ల్లో మొత్తం 426 పరుగులు చేశా డు కానీ గుజరాత్ జట్టును ప్లే ఆఫ్స్ కు నడిపించడంలో విజ యం సాధించలేకపోయాడు. ఈ సీజన్ లో శుభ్‌మన్ గిల్ రెండో అర్ధశతకం సాధించాడు. గిల్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై కేవలం 38 బంతుల్లో 60 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబా ద్ తో జరిగిన గుజరాత్ టైటాన్స్ నాలుగో లీగ్ మ్యాచ్ లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. గిల్ 43 బంతుల్లో 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలి చాడు. శుభ్‌మన్ గిల్ 2018లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు.



# మహేశ్-రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు- ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



## ఈడియట్ పాట రీ క్రియేట్ చేస్తున్న రవితేజ

రవితేజ హీరోగా నటిస్తోన్న 75వ చిత్రం 'మాస్ జాతర' భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల కథానాయిక. సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో విడుదలైంది. 'తు మేరా లవర్' అంటూ సాగే ఈ పాటలో రవితేజ.. 'ఇడియట్' సినిమాలోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి' పాట ఐకానిక్ స్టెప్పును రీక్రియేట్ చేశారు. ఫుల్ పాట 14న విడుదల కానుంది.



## రామరామ పాట విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా ఫస్ట్ సింగిల్ రామ రామ అనే పాటను విడుదల చేసారు. అయితే ఈ పాట విడుదలకు ముందు దర్శకుడు వశిష్ట.. హైదరాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నాడు. శనివారం ఉదయం కర్మాన్‌ఘాట్ ఆలయంకు వెళ్లిన వశిష్టతో పాటు- చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సినిమా పెద్ద హిట్టు అవ్వాలని కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను చిత్రబృందం తాజాగా పంచుకుంది.



# కవర్ పేజ్‌పై స్టైలిష్ అందాల రకుల్

టాలీవుడ్‌లో 'కెరటం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. అంతకు ముందు కన్నడంలో గిల్లి సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. కానీ ఆ సినిమా పెద్దగా ఆడలేదు. దాంతో టాలీవుడ్ వైపు అడుగులు వేసింది. తెలుగులో మొదటి సినిమా కెరటం పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా 2013లో సందీప్ కిషన్ హీరోగా నటించిన 'వెంకటాద్రీ ఎక్స్‌ప్రెస్' సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ నటనకు మంచి మార్కులు దక్కాయి. అందుకే టాలీవుడ్‌లో సుదీర్ఘ కాలం పాటు ఈ అమ్మడికి ఆఫర్లు వచ్చాయి.

టాలీవుడ్‌లో దాదాపు ఆరు ఏడు సంవత్సరాల పాటు వరుసగా సినిమాల్లో నటించడం ద్వారా ఈ అమ్మడు స్టార్ హీరోయిన్‌గా, టాప్ హీరోయిన్‌గా నిలిచింది. సౌత్‌లో ఒకానొక సమయంలో అత్యధిక పారితోషికం తీసుకున్న హీరోయిన్స్ జాబితాలో నిలిచింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేయడంతో పాటు, అత్యధికంగా స్టార్ హీరోల సినిమాలను చేసిన ఘనత కూడా ఈ అమ్మడు సొంతం చేసుకుంది. ఒకానొక సమయంలో మహేష్ బాబుతో సినిమాకు సైతం డేట్లు ఇవ్వలేక పోయేంత బిజీగా సినిమాలు చేసింది. ప్రస్తుతం సౌత్ సినిమాల్లో పెద్దగా ఆఫర్లు దక్కించుకోలేక పోతున్న రకుల్ బాలీవుడ్‌లో మాత్రం అడపా దడపా సినిమాలు చేస్తోంది.

# అన్ని టెన్షన్‌లు వదిలి హాయిగా యంగ్ బ్యూటీ


కెరీర్.. డబ్బు.. కీర్తి.. హెూదా! అంటూ చాలా టెన్షన్లు మనిషి నెత్తిన రుద్ర తాండవం ఆడుతూ ఉంటాయి. వాటన్నిటి కోసం పాకులాటతోనే ఒత్తిళ్లను అనుభవించాలి. కానీ అలాంటి ఒత్తిళ్లతో పని లేకుండా ఎంతో హాయిగా చిన్న పిల్లలా ఆటలాడుకునే అవకాశం అదృష్టం అందరికీ ఉండదు. వీటన్నిటికీ అతీతంగా కనిపిస్తోంది ఇక్కడ ఉన్న ఈ అందాల కథానాయిక. కెరీర్ టెన్షన్ లేదు... పెళ్లి ప్రెజర్ లేదు. లవ్వు గివ్వు బ్రేకప్‌ల గోల అసలే లేదు. ప్రస్తుతం ప్రశాంతంగా ఉంది. హాయిగా నచ్చినట్టు ఎంజాయ్ చేస్తోంది. ఒకరికి జవాబు దారీగా ఉండాల్సిన పని కూడా లేదు. ప్రస్తుతం ఇంట్లోనే తనకు నచ్చిన వారితో సరదాగా జీవితం గడుపుతోంది. ముఖ్యంగా తన పెట్ డాగ్ తో. ఈ కథానాయిక ఎవరో ప్రత్యేకించి చెప్పాలా? మూగ జీవాలతో సావాసంలో చాలా ప్రశాంతతను ఆస్వాధిస్తున్న ఈ హీరోయిన్ - మెహ్రీన్ ఫీర్జదా. ఎఫ్ 2, ఎఫ్ 3 లాంటి బ్లాక్ బస్టర్లలో నటించిన ఈ బ్యూటీ, ఇంకా అభిమానుల హృదయాల్లో హనీగానే తిష్ఠ వేసింది. ఎఫ్ 3 సెట్స్ పై ఉండగానే పెద్ద ధనవంతుడితో నిశ్చితార్థం అయింది. కానీ అది పెళ్లి వరకూ వెళ్లలేదు. వారు అధికారికంగా విడిపోయారు. ఆ తర్వాత మెహ్రీన్ తిరిగి నటనలో కొనసాగింది. కానీ ఇటీవల లైమ్ లైట్ కు దూరంగా ఉంది. ప్రశాంతంగా తన వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాధిస్తోంది. సినిమాలు షూటింగులు అంటూ ఫ్యామిలీ టైమ్ ని స్పెండ్ చేస్తోంది. ఎలాంటి టెన్షన్లు లేకుండా ఇలా పెట్ డాగ్ తో సరదాగా టైమ్ పాస్ చేస్తోంది. నచ్చినట్టు జీవించడంలో ఉండే ఆనందం వేరు. దానిని మెహ్రీన్ సొంతం చేసుకుంది. అన్ని టెన్షన్లకు దూరంగా.. హాయిగా..!



# మరో బాంబ్ పేల్చిన ఖుషి కపూర్

దివంగత నటి శ్రీదేవి నట వారసురాలుగా జాన్వీ కపూర్, ఖుషి కపూర్ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చారు. జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయింది. అయితే హిందీలో ఇన్నాళ్లు దక్కని హిట్ ఎట్టకేలకు దేవర సినిమాతో దక్కిన విషయం తెల్సిందే. టాలీవుడ్‌లో ప్రస్తుతం రామ్ చరణ్ కి జోడీగా పెద్ది సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి ఫుల్ డిమాండ్ ఉంది. కానీ జాన్వీ కపూర్ మాత్రం బాలీవుడ్ సినిమాలపైనే ఎక్కువ ఆసక్తి కనబర్చుతోంది. చరణ్, ఎన్టీఆర్‌లు పాన్ ఇండియా స్టార్స్ కావడంతో హిందీలోనూ వారికి మార్కెట్ ఉన్న కారణంగా ఆ సినిమాల్లో నటించేందుకు ఒప్పుకుంది.

ఒక వైపు జాన్వీ కపూర్ వరుస సినిమాలతో దూసుకు పోతుంటే ఖుషి కపూర్ మాత్రం ఇండస్ట్రీలో ఎంట్రి ఇచ్చి బ్రేక్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. 2023లో ది ఆర్చీస్‌తో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. అందులో ఖుషి కపూర్ పాత్రకు ప్రాముఖ్యత దక్కినప్పటికీ నటనతో అంతగా ఆకట్టుకోలేక పోయింది. అయినా కూడా ఈ అమ్మడికి బాలీవుడ్‌లో స్టార్ కిడ్ కావడం వల్ల ఆఫర్లు వస్తున్నాయి. తెలుగులో అక్క మాదిరిగా సినిమాలు చేయాలని ఖుషి కపూర్ ప్రయత్నాలు చేస్తోందట. కానీ తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి ఖుషి కపూర్‌కి పెద్దగా సిగ్నల్ రావడం లేదని తెలుస్తోంది. హిందీలో ఈమె ఇటీవల నటించిన లవ్ యాపా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463